తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

16 మే 2024

సంపుటి : 01

సంచిక : 348

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు

# సజీవదహనం





- పల్నాడులో ఘోరం రోడ్డు ప్రమాదం
- ట్రావెల్ బస్సు ఢీకొట్టిన టిప్పర్
- టిప్పర్ వెనుక నుంచి బస్సును బలంగా ఢీ కొట్టింది
- ఐదుగురు సజీవ దహనం

తరంగాలు-అమరావతి,

పల్నాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సొంత ఊరులో ఓటు వేసి మళ్లీ హైదరాబాద్‌కు ప్రైవేటు బస్సులో కొంతమంది బయలుదేరారు. బస్సు కొంతదూరం వెళ్లగానే మృత్యువు టిప్పర్ రూపంలో దూసుకొచ్చింది. టిప్పర్ వెనుక నుంచి బస్సును బలంగా ఢీ కొట్టింది. వెంటనే చెలరేగిన మంటల్లో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో 20 మంది గాయపడ్డారు. అసలేం జరిగింది? మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా నుంచి అరవింద ప్రైవేటు టావెల్స్‌కి చెందిన ఓ బస్సు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సులో ఎక్కువమంది చినగంజాం, గొనసపూడి, నీలాయపాలెం ప్రాంతానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారు. -మిగతా 2 లో

# రైతులపై ఇంత నిర్లక్ష్యమా



- తడిసిన ధాన్యం కొనడంలో ఎందుకీ ఉదాసీనత
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నా చీమకుట్టినట్లుగా లేదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గతంలో తరుగుపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు ఇప్పుడు ఎందుకు పట్టించుకోరని అన్నారు. ఇకపోతే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నాలుగు సార్లు బీఆర్ఎస్ మాత్రమే గెలిచిందని తెలిపారు. కేసీఆర్‌కు బలాన్ని చేకూర్చేలా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. -మిగతా 2 లో

# గర్భంలో పిండానికి కూడా జీవించే హక్కు ఉంటుంది

- చట్టానికి విరుద్ధంగా ఉత్తర్వులను జారీ చేయలేం
- అవివాహిత పిటిషన్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

తరంగాలు-న్యూఢిల్లీ,



గర్భంలోని పిండానికి కూడా జీవించే ప్రాథమిక హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలని 20 ఏళ్ల అవివాహిత దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించేందుకు సుప్రీంకోర్టు ఈ రోజు నిరాకరించింది. మే 3న తన గర్భాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. మేము చట్టానికి విరుద్ధంగా ఏ ఉత్తర్వులను జారీ చేయలేము అని ధర్మాసనం స్పష్టం చేసింది. కడుపులో ఉన్న బిడ్డకు కూడా జీవించే హక్కు ఉంటుందని, దాని -మిగతా 2 లో



# పివోకే ఎప్పటికీ భారత్‌లో భాగమే

- దానిని విలీనం చేసుకోవడమే తరవాయి
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ

కోల్‌కతా, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోమారు స్పష్టం చేశారు. దీనిని భారత్‌లో విలీనం చేస్తామని ప్రకటించారు. బుధవారం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిరసనలను ప్రస్తావిస్తూ.. పీవోకే భారత్‌లో భాగమే. మేం దానిని తీసుకుంటామని అన్నారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఒకప్పుడు -మిగతా 2 లో



# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం
- పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోయిన నష్టం
- ప్రకటనలే తప్ప కానరాని కార్యాచరణ
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అన్నదాతలు
- పలుచోట్ల నిరసనలు..ధర్నాలు..రాస్తారోకోలు
- బీబీనగర్ వద్ద జాతీయ రహదారిపై ధర్నాతో నిలిచిపోయిన ట్రాఫిక్

తరంగాలు-హైదరాబాద్,

వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో ధాన్యం తడిసింది. -మిగతా 2 లో



## నెహ్రూ జూ పార్క్‌లో అరుదైన తెల్లపులి మృతి

హైదరాబాద్

హైదరాబాద్ నెహ్రూ జూ పార్క్‌లో మగ బెంగాల్ టైగర్ 'అభిమన్యు' మృత్యువాత పడింది. 9 ఏళ్ల కిందట జూ పార్క్ లోనే జన్మించిన అభిమన్యు అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందినట్లు జూ పార్క్ క్యూరేటర్ ప్రకటించారు. బెంగాల్ టైగర్ 'అభిమన్యు' అరుదైన తెల్లపులి. దీనికి గతేడాది ఏప్రిల్‌లో 'నెఫ్రిటీస్' అనే కిడ్నీ సంబంధమైన వ్యాధి ఉన్నట్లు జూ అధికారులు -మిగతా 2 లో

# ఓటు బ్యాంక్ రాజకీయాలకు నేను దూరం

## సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను



- అధికి సంతానం ఉన్నవారంటే పేదలే
- అది ఓ వర్గానికే అంటగట్టడం తగదు
- ప్రధాని మోడీ స్పష్టీకరణ

తరంగాలు-వారణాసి,

తానెప్పుడూ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడలేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యానని అన్నారు. తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారం చేయడంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ఓ -మిగతా 2 లో

## అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్య

నగల కోసమే అని గుర్తించిన పోలీసులు



తరంగాలు-ములుగు, ములుగు జిల్లాలో అంగన్‌వాడీ టీచర్ మృతిని దారుణ హత్యగా గుర్తించారు. ఆమె మెడకు స్కార్ఫ్‌ను చుట్టి -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper

## ఎం.ఎల్.సి ఎన్నికలకు బ్యా లెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలి.



**తరంగాలు /మహబూబాబాద్,**
మే 27 న నిర్వహించే నల్గొండ,వరంగల్, ఖమ్మం ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకుని ఎన్నికల. నిర్వహణకు సమాయత్తం కావాలని అడిషనల్ సీ.ఈ.ఓ లోకేష్ కుమార్ అన్నారు.
మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి హైదరాబాద్ నుండి వరంగల్,నల్గొండ, ఖమ్మం ఎం.ఎల్.సి ఎన్నికలపై పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి ఎన్నికలకు తమ తమ జిల్లాలోని బ్యాలెట్ బాక్సులను తయారు చేసుకొని సిద్ధముగా ఉంచుకోవాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, రోజు వారీ నివేదికలు ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎం.ఎల్.సి ఎన్నికలకు జిల్లాలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, డి.పి.ఓ, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు చేయూత

**-అల్లం రమ- నాగేశ్వరావు పెళ్లి రోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు 50కేజీల బియ్యం అందజేత...**



**తరంగాలు/కేసముద్రం/**
బుధవారం కేసముద్రం పట్టణ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రమ- నాగేశ్వరావు ల పెళ్లిరోజు సందర్భంగా వారి అనుచరుల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి తండాకు చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం,మరియు పండ్లు అందజేశారు.కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకునే పుణ్య దంపతులు అల్లం రమ, నాగేశ్వరావులు ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గం ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఎండీ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, బదవాత్ శంకర్, బనోత్ నరేష్,దరంసోత్ సేవల్, ఎండీ నూరోద్దీన్, కొడండ పనీ, ఎండీ సమీర్,తరాల భరత్, లింగా, మహేష్, తోట అఖిల్, బోడ విక్కీ,ఎండీ రఫీ, భూక్యా అరుణ్,ఆగే చిన్న వెంకన్న,మని,రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు

**-అల్లం రమ నాగేశ్వరావు పెళ్లిరోజు పురస్కరించుకొని పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**తరంగాలు/కేసముద్రం/**



కేసముద్రం లోని నిరుపేద కుటుంబాలకు అనారోగ్యంతో ఉన్నవారిని ఆదరించి వారికి పండ్లు ఆపిల్ జ్యూస్ పిడిఎస్-ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అల్లం రమ నాగేశ్వరావు పెళ్లిరోజు పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ప్రతి ఒక్కరి పెళ్లి రోజులు పుట్టినరోజులు నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ మాకున్న దాంట్లో కొంత నిరుపేదలకు అనారోగ్యంతో ఉన్నవారికి యచకులకు సహాయం అందిస్తున్నామని ఆ దేవుని దయలో ప్రజల ఆశీర్వాదాలతో రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడతామని పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేశులు తెలిపారు. అల్లం రమా నాగేశ్వరావు కుటుంబం వారి గురించి చర్చిలో ప్రార్థనలు జరిపించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ పృథ్వీరాజ్ పుల్లెంల శ్రీధర్ లు పాల్గొన్నారు.

# ఎండిన కొయ్యకాలు భూమీద తగలబెట్టొద్దు: మంత్రి తుమ్మల





**-రైతులకు మంత్రి తుమ్మల వినతి**
**-భూసారం తగ్గిపోతుంది**
**-పంట దిగుబడి రాదంటున్న మంత్రి**
**-చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పంట భూమిమీద మిగిలిన ఎండిన కొయ్యకాలు సాగు భూమిలో తగలపెట్టవద్దని, తద్వారా భూసారం తగ్గి పంట దిగుబడి రాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. అలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవసాయ అధికారులు వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. ఇక ముందు వీటిని నిరోధించే అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. పంటలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మంత్రి తెలిపారు. దీనిపై అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులు మీద చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వరి కొయ్యకాలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. అంతేకాకుండా పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనే క మార్పులు రావడం, పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. మిషన్‌తో హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమి సారాన్ని కోల్పోతుంది వరికొయ్యలను (కొయ్యకాలు) కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటం నాజీవిత లక్ష్యం

**-త్వరలోనే అది నెరవేరబోతుంది**
**-సీతారామ కాలువ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**
ఏన్కూరు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి,రైతులకు సాగునీరు అందించటమే తన జీవిత లక్ష్యం అని,ఆ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఏన్కూరు సీతారామ లింక్ కెనాల్ ను సందర్శించారు. లింకు కెనాల్ పనులను పరిశీలించారు.త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు సమీపంలో టన్నెల్ పూర్తయి,పాలేరు రిజర్వాయర్ లో కలిపితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిపారు.గోదావరి జలాలు వాడుకున్న మొట్టమొదటి ప్రాజెక్టు అవుతుందని అన్నారు. త్వరలోనే సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తయి తన జీవిత ఆశయం,కల నెరవేరుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చి సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మెయిన్ కెనాల్ పనులు నాలుగు పంప్



హౌస్ లతో పాటు దాదాపుగా అన్ని పనులు పూర్తి అయ్యాయని,పంపు హౌస్ ల ద్వారా లింక్ కాల్వలను సాగర్ కెనాల్ లో కలిపి రైతులకు నీరు అందించడం మొదటి ప్రతిపాదన, ఈ ప్రతిపాదన ద్వారా నాగార్జునసాగర్ కాలువలో కలిపే ఏన్కూరు లింకు కెనాల్ పూర్తయితే ఈ ఏడాదే వైరా ప్రాజెక్టు కింద భూములు సాగులోకి వస్తాయని తెలిపారు.గత ఏడాది లాగా కృష్ణకు నీళ్లు రాకపోయినా గోదావరి జలాలతో కృష్ణ ఆయకట్టును పండించుకోవచ్చునని సూచించారు.అదేవిధంగా వైరా ప్రాజెక్టు కింద తాగునీరు కొరత లేకుండా పోతుందన్నారు.సాగర్ జలాలు రాకపోయినా వైరా,మధిర నియోజకవర్గాలతో పాటు,సత్తుపల్లి లంకాసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకుపోయే అవకాశం ఉందని అన్నారు.ముఖ్యమంత్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు గురించి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,నేను అడగగానే సీఎం స్పందించి త్వరగా పూర్తి చేయాలన్నారు.వారి సూచనల మేరకు పనులు మొదలు పెట్టామని, రైతులకు కొంత ఇబ్బంది జరిగిన వారికి నేను,ఎమ్మెల్యే కలిసి న్యాయం చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,తుమ్మల ముఖ్య అనుచరుడు గుత్తా వెంటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్,ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,మండల నాయకులు మేడికొండూరు ప్రసాద్,మేడ ధర్మారావు,కొనకంచి రామకృష్ణ, వాసిరెడ్డి నాగేశ్వరరావు,స్వర్ణ ప్రహ్లాదరావు,చందమామ నరసింహారావు,ముక్తి వెంకటేశ్వర్లు,నల్లమల శివకుమార్,ఆది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు

**-రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు



అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలూర్ రంగంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### – ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్..



**తరంగాలు /సంగెం**

మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ఏఐకేఎఫ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే ఎలాంటి శక్తులు లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని తరలించాలి ఒకపక్క కాలం నెత్తి మీదకు వచ్చింది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సరిపడా పరదాలను ఇవ్వాలి ధాన్యం రక్షించుకోవడానికి తడవకుండా పరదాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి ప్రతిసారి రంగంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో లేటుగా ఏర్పాటు చేయడం వల్ల రైతులంతా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికే కొనుగోలు సెంటర్కు ఒక 5000 బస్తా వచ్చి 15 రోజుల నుండి వరి ధాన్యాన్ని సెంటర్లో ఆరబోయడం జరిగింది పై అధికారులు వెనువెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కాంటవేసి కొనుగోలు కేంద్రం దారులే ట్రాన్స్పోర్ట్ ధర ధాన్యాన్ని తరలించాలి రైతుల దగ్గర ఎలాంటి పైసా కూడా వసూలు చేయకూడదు పై అధికారులు ఇప్పటికైనా కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి రైతాంగాన్ని కాపాడాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల ఐలయ్య సాంబయ్య రవి ఇతరులు పాల్గొన్నారు.

## మాట్లాడుకుందాం రండి!

**-నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన**
**-ఒక్కో రోజు ఒక్కో మండలంలో**
**-17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి**
**-19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి**
**-ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం**
**-ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు.క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది




ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు.నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

## అవమాన భారంతో మెప్మా మహిళా ఆర్పి రాజీనామా

**తరంగాలు-ఆర్మూర్**

ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాటలకు మనస్థాపానికి గురై మహిళ ఉద్యోగి బుధవారం జాబుకు రాజీనామా చేసినారు.. మున్సిపల్ కమిషనర్ రాజుకు రాజీనామా పత్రాన్ని అందజేసింది. పట్టణంలో మొన్న జరిగిన లోక్సభ ఎన్నికలలో మెప్మా ఆర్పి లకు వాలంటీర్లుగా పెట్టడం జరిగింది .ఇందులో భాగంగా బీజేపీకి చెందిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎన్నికల బూతులు తిరుగుతూ డ్యూటీలో ఉన్న మహిళ ఉద్యోగి అయిన మెప్మా ఆర్పిని ఇష్టానుసారంగా బెదిరిస్తూ ఇక్కడి నుండి బయటికి వెళ్ళు గెట్ అవుట్ అని ఆమెను అట్టి బూతు నుండి బయటకు పంపించి వేశారు. ఆమె ఏం చెప్పినా వినిపించుకోకుండా గట్టిగా బెదిరిస్తూ పంపించారు. అక్కడి నుండి ఆమె ఏడుస్తూ వెళ్లి మనస్థాపానికి గురైనారు. ఆమె సార్ మాకు మున్సిపల్ కమిషనర్ గారు డ్యూటీ వేశారు అని ఎంత చెప్పినా వినకుండా మీ ఆర్పి లకు ఇక్కడ ఏం పని ఎందుకు వచ్చారు అని ఆమెను అందరి ముందు అవమానించాడు. ఎమ్మెల్యే మాటలకు మనస్థాపానికి గురైన మహిళా ఉద్యోగి తాను చేస్తున్న ఆర్పి పనికి రాజీనామా చేశారు. ఎవరి



భర్తలైనా రాజకీయాల్లో ఉంటే వారి భార్యలు జాబులు చేయకూడదా ?రాజకీయాల్లో ఉన్న వ్యక్తుల భార్యలు జాబులు చేయడం? లేదా అని ప్రశ్నించారు. భర్తలు రాజకీయాల్లో ఉంటే వారి భార్యలను ఎమ్మెల్యే ఇలాగే అవమానిస్తారా అని అడిగారు. న్యాయం కోసం ధర్మం కోసం పనిచేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఆడవారి తో మాత్రం ఎలా మాట్లాడాలో తెలియదా అని అన్నారు. ఒక ఎమ్మెల్యే హెూదాలో ఉండి అందరిని సమానంగా చూడాలని ఇలా కించపరిచేలా ప్రవర్తించకూడదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా తన రాజీనామాకు మాత్రం ఎమ్మెల్యే కారణం అని ఆమె అన్నారు.

## పట్టణ ట్రాఫిక్ సీఐ గా ఓడి రమేష్



**తరంగాలు-ఆర్మూర్**

పట్టణంలో ట్రాఫిక్ సిఐగా ఓడి రమేష్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశానుసారం ట్రాఫిక్ సిఐ రమేష్ అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో ఒకరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను రోడ్డుపై పార్క్ చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీసీ నర్సింగ్ రావు, నారాయణ, హెూం గార్డ్ మోహన్ లు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి మృతి పట్ల రైతు సంఘం నివాళులు



**తరంగాలు -ఆర్మూర్**

ధర్పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బుధవారం నివాళులు అర్పించింది. భీంగల్ మండల పరిధిలోని చేంగల్ గ్రామ నివాసి ప్రవీణ్ ధర్పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ తన సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉంటూ ప్రేమ అనురాగాలని పంచిన వ్యక్తిని ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం.. ప్రధాన కార్యదర్శి. వి ప్రభాకర్. కార్యదర్శి దేవారం అన్నారు. ప్రవీణ్ ప్రాతివదేహానికి పూలమాల తో నివాళులర్పించారు. వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల్ని ఒక సంఘ బాధ్యుడిగా సామరస్యంగా ప్రశాంతంగా పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేవాడు మరోవైపు రైతు సంఘాలతో కూడా స్నేహపూర్వకంగా ఉండేవాడని తాను భౌతికంగా దూరం కావడం ఎంతో బాధకరమని అన్నారు. తన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని కోరుతూ సంతాపం తెలియజేశారు.. నివాళు లర్పించిన వారిలో.. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు బాబన్న దేవారం.సిరికొండ నాయకులు బాల్ కిషన్.. సత్యనారాయణ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ . తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ అధికారుల తీవ్ర సంతాపం. ధర్పల్లి మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ మృతి పట్ల ఏ డి ఏ విజయలక్ష్మి, వేల్పూర్ ఆర్మూర్ వ్యవసాయ అధికారులు నరసయ్య, హరికృష్ణ లు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసినారు.

## శిశుగృహ పిల్లలకు వస్తువుల వితరణ...

**-నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**

ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి పసి పిల్లల హెూమ్ శిశుగృహ పిల్లలకు అవసరమైన బట్టలు, పరుపులు బొమ్మలు , డైపర్స్,పాల డబ్బాలు, సబ్బులు ,దోమతెరలు ఇలా పసి పిల్లల కు అవసరమైన ప్రతి ఒక్కటి ఉచితంగా పంపిణీ చేశారు.దాత తంగెళ్ళపల్లి కిషన్ నరేష్ బొమ్మలు, ఇంకొంత పిల్లల సామాగ్రి ని అందించారు.అన్నింటిని శిశుగృహ సిబ్బందికి డాక్టర్ అనితా రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ అంతా చెత్త కుండీల్లో, ముళ్ల పొదలలో ఆడ పిల్లలను వద్దు అనుకొని విసిరి వదిలేసిన పిల్లలు ఉంటారని వారికి అమ్మను కాలేకపయినా అమ్మ ప్రేమను అందించాలని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు .మన వరంగల్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా హన్మకొండ నగరంలో అలాగే గ్రామాల్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు జన్మనిచ్చే సందర్భంలో ఎన్నో ఆశలు పెట్టుకుని అమ్మాయి అయినా అబ్బాయి అయినా వారిని కంటికి రెప్పలా చూసుకునే తల్లిదండ్రులు మనకు ఎంతో మంది కనబడతారు అయితే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు చేసి పాపా బాబు అని చెప్పడానికి చట్టం



అంగీకరించదు అయినా కొంతమంది తల్లిదండ్రులు తెలుసుకుని బ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఊరుకొండ గ్రామంలో ఎవరో గుర్తుతెలియని తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన ఆడపిల్లను బ్రతికుండగానే భూమిలో పాతిపెట్టిన దాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించి పోలీసులు దృష్టి తీసుకురావడం సమాజంలోని మానవతా హృదయం ఉన్న వ్యక్తులు అధికారులు వెంటనే స్పందించి ఆ పాపను కాపాడగలిగాం, ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రి కి విజ్ఞప్తి మీరు మీ పిల్లలకి జన్మనిచ్చే సందర్భాల్లో మీరు పోషించలేని పరిస్థితిలో ఉన్నట్లయితే ఆ పాపను గాని బాబును గానీ హత్య చేయకుండా బాలల న్యాయ మండలి చట్ట ప్రకారం మీరు స్వచ్ఛందంగా ఆ పిల్లల్ని ప్రభుత్వానికి అప్పగించ వచ్చు ఈ అప్పగించిన పిల్లలను సమాజంలో ఎవరైతే పిల్లలు లేని దంపతులు ఉన్నారు వారికి పిల్లల దత్తత చట్ట ప్రకారం వారికి అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ ఆడపిల్ల రక్షించే ఉద్యమంలో ఆశా కార్యకర్తలు ,అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు ,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా ఆడపిల్లల యొక్క ప్రాధాన్యత గురించి వివరించి వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను అందజేటట్లు చూడాలని , అదేవిధంగా ఆడపిల్లలను పూర్తిగా ప్రేమ పూర్వకంగా చూసి వారిని అభివృద్ధి లోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని,చైల్డ్ లైన్ బాలల పరిరక్షణ విభాగం విస్తృతంగా ఆడపిల్లల రక్షణ సంరక్షణ విషయంలో, జేజే ఆక్ట్ చట్టం పట్లా గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో డోనర్ తంగెళ్ళపల్లి కిషన్ నరేష్, దేవరకొండ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుందూరు జానారెడ్డి గారు పొన్నూరు సుబ్బారావు సార్ (మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు) గారిని మర్యాదపూర్వకంగా కలిశారు

-అలింగనం చేసుకొన్న గురు- శిష్యులు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

గురువుని ఆరోగ్యం మరియు కుశల క్షేమాలను అడిగి తెలుసుకున్న జానారెడ్డి గారు లిశిష్యుడుని సాధారంగా కార్ వద్దకు నడిపంచుకుంటూ వచ్చిన గురువు వారి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, పీసీసీ మెంబర్ పగిడి రామలింగం మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తిరునగరు, వార్డు కౌన్సిలర్ సాదేఖ బేగం ఖాదర్, పొదిల వెంకటమ్మ , ఉదయ్ భాస్కర్, అమృతం దుర్గ సత్యం, మలగం రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న , గాయం ఉపేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, సైదులుబాబు, తదితరులు పాలుగోన్నారు

# వర్ధన్నపేట ప్రగతిని దేశానికి చాటాలి

-సెంట్రల్ టీమ్ కు అన్ని విధాల సహకరించాలి
- సాధించిన ప్రగతి నివేదికలు సమర్పించాలి
-ఇల్లంద సమీక్షా సమావేశంలో డిఆర్డిఎ డిఆర్డిఓ కౌసల్యాదేవి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల ప్రగతిని దేశానికి చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్డిఎ డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచించారు. మంగళవారం మండలంలోని ఇల్లందలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈజీఎస్, సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం సెంట్రల్ టీం సందర్శన నిమిత్తం ప్రణాళికల రూపొందించి, ఎలాంటి సందేహాలకు అవకాశం లేకుండా పూర్తిస్థాయి ప్రగతి నివేదికలతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో ఉపాధి హామీ పనుల ప్రగతిని జాతీయస్థాయిలో చాటి చెప్పి తగిన గుర్తింపు పొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇల్లందలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం డిఆర్డిఓ కౌసల్య దేవిని గ్రామైక్య సంఘాల ప్రతినిధులు సహాయకులు సెర్ప్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీ ఓ ధనలక్ష్మి, ఏపీవో నాగేశ్వరరావు, ఏపీఎం వేణు, గోలి కొమురయ్య, రమేష్, సురేష్, వివో ప్రతినిధులు తుళ్ల శ్రావణి, స్వప్న, రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక ,వివోఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి పద్మావతి, ఆకుల స్రవంతి ,గ్రామపంచాయతీ కరోబార్ రాజు ,చోటే మియా, స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి వృద్ధాశ్రమానికీ 50కిలోల బియ్యం పంపిణీ...


-యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 100 లో భాగంగా 50కేజీల రైస్ అందజేత.



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ బాయ్స్ కళాశాల లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న పులి కిరణ్ కుమార్ , ముద్దు రాజశేఖర్ , మునిగాల రాంప్రసాద్ సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ – 100 లో భాగంగా 50కేజీల రైస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి కిరణ్ కుమార్ , ముద్దు రాజశేఖర్ , మునిగాల రాంప్రసాద్ , దిద్ది సురేష్ , ఇమ్మడి శివకుమార్ , కుమ్మరి సాయి చరణ్ , అశోక్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు ఉన్నారు.

# మామహేశ్వరం దేవాలయానికి బంగారు గొలుసు విరాళం



**తరంగాలు-అచ్చంపేట**

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు రవికాంత్ గౌడ్, సతీమణి రమ్యలు బుధవారం రూ.80. వేలు విలువచేసే బంగారు చైన్ విరాళంగా ఇచ్చారు. గతంలో వీరు శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంను దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని స్వామివారికి మొక్కారు. మొక్కులు తీరడంతో బంగారం గొలుసును ఇచ్చారు. దేవస్థాన కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు లు వారిని సన్మానించారు. దాతలు విరాళాలు ఇచ్చి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు

# మల్లు రవి గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు

-ఇదే స్ఫూర్తితో పని చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించాలి
-కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి



**తరంగాలు-పెద్దమందడి**

ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లు రవి గెలుపు కోసం పని చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పార్లమెంట్ ఓటింగ్ సరళిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా పోలైన వివరాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి వచ్చే ఓట్ల వివరాలను కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇదే స్ఫూర్తితో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేఘారెడ్డి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను గ్రామాలలో క్లీన్ స్వీప్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పని చేసిన కార్యకర్తలను పార్టీ అక్కున చేర్చుకుంటుందని, రాబోయే కాలంలో నామినేటెడ్ పదవులు కానీ, పార్టీ పదవులతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు , ఎంపీపీలుగా అవకాశం వస్తుందని ఆయన తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలం పాటు స్థానిక సంస్థల ఎన్నికలు కొనసాగే అవకాశం ఉంటుందని పార్టీ బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గెలిపించి అధిష్టానానికి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**తరంగాలు-మాక్లూర్**

మండలంలోని కల్లేడ గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన బుదవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కల్లేడ గ్రామానికి చెందిన ఉమ్మెడ చిన్నారెడ్డి(47) మంగళవారం రాత్రి కురిసిన గాలి వానకు నేలకొరిగిన మోటార్ డబ్బా, తెగిన వైర్లను బుదవారం సాయంత్రం సరి చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. మృతుని బార్య చిన్న నర్సు బాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు.

# యాచారంలో గులాబీ పార్టీకి బిగ్ షాక్..?

**తరంగాలు-రంగారెడ్డి**

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా యాచారం మండలంలో గులాబీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన క్యాడర్ అంతా క్రాస్ ఓటింగ్ పాల్పడినట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీకి చెందిన పెద్దలే కారు గుర్తుకు కాకుండా కమలం పువ్వు గుర్తుకు ఓటేసినట్లు మండలంలో చర్చనీయా అంశంగా మారింది. మండలానికి బాధ్యత, ప్రధాన భూమిక పోషిస్తున్న ముఖ్యనాయకులు కింది స్థాయి కార్యకర్తలకు కమలం పువ్వుకు ఓటేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అవాకయ్యారు. మండలంలో గత్యంతరం లేక ఆ నాయకుల మాటను కాదనలేక క్రాస్ ఓటింగ్ చేసినట్లు నిర్భయంగానే కొంతమంది వెల్లబుచ్చారు. సొంత నియోజకవర్గంలోనే తమ పార్టీ నాయకులే క్రాస్ ఓటింగ్ చేయాలని కిందిస్థాయి కార్యకర్తలకు తెలిపితే మిగతా 6 నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్లే ఊహించుకోవచ్చు. సొంత నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి క్యామకు చుక్కెదురయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా యాచారం



మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, బీజేపీ డబ్బులు పంచడంతో ఆ పార్టీలకు కలిసి వచ్చినట్టు అనుకూల వాతావరణం కనిపించింది. గులాబీ పార్టీ శ్రేణులు డబ్బులు పంపిణీ లేకపోవడంతో ప్రధాన నాయకులు చేతులెత్తేశారని కిందిస్థాయి వారు అనుకుంటున్నారు. పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న గులాబీ పార్టీ ఓడిపోయిన 5 నెలలకే ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడటం చర్చనీ అంశంగా మారింది. ఒక్కసారిగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనంతరం బీఆర్ఎస్‌లో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది. గులాబీ అభ్యర్థికి బదులు బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలనడం బీఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి నెలకుంది. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభావం ఎలా ఉంటుందోనని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన గురవుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని గ్రామాలలో, ఫార్మాసిటీ వ్యతిరేక గ్రామాలలో పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన మల్‌రెటడ్డి రంగారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందన్న విషయం తెలిసిందే. ఎంపీ ఎన్నికల్లో కూడా ఆ తరహాలోనే క్రాసోటింగ్ విష్పష్టంగా తెలుస్తోంది. ఈ విషయంపై మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. జూన్ 4న వచ్చే ఎన్నికల ఫలితాల్లో మండలంలోని 59 బూత్‌ల్లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయనే భవితవ్యం తేలనుంది.

# పడకల్ లైబ్రరీకి పుస్తకాల వితరణ..



**తరంగాలు-జక్రాన్ పల్లి**

విజ్ఞానం, వినోదం అందించే పుస్తకాలను అందరూ చదవాలని ఉషా బాల పవన్ కుమార్ గారి గొర్తి ఈశ్వర ట్రస్టు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సంస్థ యొక్క నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పాట్కూరి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ట్రస్ట్ ఆధ్వర్యంలో సినారె సరస్వతం, బొడ్డులో సంచి భారతదేశంలో తత్వశాస్త్రం తదితర 40 రకాల పుస్తకాలను జక్రంపల్లి మండలం పడకల్ గ్రామీణ గ్రంథాలయానికి వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంకం నరేష్, మరియు అల్లూరి గంగారెడ్డి సట్ల సాయన్న మరియు లోకపురుషోత్తం మహేందర్ రెడ్డి బాలా గౌడ్ సుమన్ ప్రవీణ్ రుస్తుంఖాన్ తంబాకుల గంగారెడ్డి గ్రంథపాలకులు రీడర్స్ తదితరులు పాల్గొనడం

# అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి..

**- జూన్ 15 వ తేదీ లోగా గుడి చెరువు పనులు పూర్తి చేయాలి..**
**- గుడి చెరువు, పార్క్, అభివృద్ధి పనుల పరిశీలన: కలెక్టర్ అనురాగ్ జయంతి..**



**తరంగాలు- వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించి పనులు సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలని సూచించారు. పిల్లల ఆట స్థలాలు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలని, రంగులు వేయించాలని ఆదేశించారు. వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సంఖ్యను పెంచి, పనులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. సూర్య నమస్కార్ వద్ద మొక్కలు, గ్రీనరీ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు పలు సూచనలు చేశారు. ఆయన వెంట టూరిజం సీఈ వెంకటరమణ, డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం...



**తరంగాలు-రాజాపూర్**

బీరాజాపూర్ మండలంలోని తిర్మలపూ గ్రామపంచాయతీకి చెందిన కావలి రవి(28) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, వార్డ్ మేంబర్ కావాలి శ్రీను, భాస్కర్, పెరుమల్ల వెంకటేష్, కావలి రాజు, కావలి నారాయణ, రవి, యాదయ్య, ప్రవీణ్, శ్రీను మరియు గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులగిద్ద గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ,శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతరలో పాల్గొన్న

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య..**



**తరంగాలు-గద్వాల్**

జోగులాంబ గద్వాల్ జిల్లా నియోజక వర్గం ధరూర్ మండలం కోతులగిద్దె గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ, శ్రీ శ్రీ ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య కు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించరు..ఆ తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు..
వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాసరావు, కుర్వ శ్రీనివాసులు, కర్రెప్ప,జంగిలప్ప,రంగస్వామి గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, మద్దిలేట్టి, సద్దనోంపల్లి గోపాల్,కిష్టప్ప,ఓబులోనిపల్లి పరుశరాముడు తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**తరంగాలు-శంకరపట్నం**

డీజిల్ ట్యాంకర్ బోల్తా పడి ఒకరు మృతి చెందిన ఘటన పూర్తి వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వరంగల్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ మార్గమధ్యలో తాడికల్ వద్ద అదుపుతప్పి తాడికల్ గ్రామానికి చెందిన పూదరి శ్రీనివాస్ (45)తో పాటు మరో నాలుగురిని డీజిల్ ట్యాంకర్ ఢీకొంది. ఈ ఘటనలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా వారికి గాయాలు కాగా వారిని 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పతికి తరలించారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సూరెపల్లి రైతుల ధర్నా..



**తరంగాలు-భువనగిరి కలెక్టరేట్**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. భువనగిరి మండలం సూరెపల్లి గ్రామ రైతులు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఒకవైపు అకాల వర్షాలకు వడ్లు తడిసి ముద్దవుతున్నాయని, అయినా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగడం లేదని, ఇప్పటికే వర్షాకాలం సమీపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని తాళం వేసి ఒక్క ఉద్యోగస్తులను లోనికి ప్రవేశించ కుండా ముట్టడిస్తామని హెచ్చరించారు. సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించడం తో డిఎం గోపికృష్ణ అక్కడికి వచ్చి హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూనూరు ఆంజనేయులు, బొడ్డు మైసయ్య, అనంతరెడ్డి, మాధవరెడ్డి లు పాల్గొన్నారు.

# పోచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

**-నూతన కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా వెంకటరామ్ రెడ్డి ఎన్నిక**
**-శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి**
**-నూతన దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్**



**తరంగాలు-ఇబ్రహీంపట్నం,**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన దేవాలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా పులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా వెంకటపురం ఆచారి, తాళ్లపల్లి జంగయ్య, బొదాసు జంగయ్య, పంది మహేందర్, కాటం కృష్ణ, భేగరి జైపాల్ కల్పన, బల్జా శ్రీశైలం, గోరిగే అజయ్, పొట్లచెరువు రాఖేష్, సుంకరి శివ, దాసరి నర్సింహ, మంగలి చిన్న బాలయ్య, ఆండేకార్ దేవేందర్, బట్టి యాదగిరి, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శ్రీ లక్ష్మి నరసింహస్వామీ దేవాలయ కమిటీ పెద్దల,గ్రామస్థుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్ మాట్లాడుతూ...శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. భక్తి,శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. దేవాలయ అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతామని చెప్పారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామీ దేవాలయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సాయ,శక్తుల కృషి చేస్తానని చెప్పారు. జాతర ఉత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వంగేటి తిరుమల్ రెడ్డి, ధనంజయ్, గొరిగే కుమార్, ప్రభాకర్ గౌడ్, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేష్, తదితరులను సలహాదారులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ పులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తాళ్ళపల్లి చిన్న, తుమ్మటి శ్రీశైలం యాదవ్, వంగేటి మధుసుధన్ రెడ్డి, నల్లబోలు రంగారెడ్డి, తోట్ల శేకర్ రెడ్డి, సంగిరెడ్డి భూపతి రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కులాలు వేరు కావడంతో ప్రేమికులు మృతి

**- ప్రేమ వివాహంలో రెండున్నర నెలల క్రితం అమ్మాయి మృతి..**
**- మూడు నెలలు అనంతరం అబ్బాయి మృతి..**



**తరంగాలు-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన బిట్కూరి మనోహర్ కురుమ (23), అదే గ్రామానికి చెందిన ఎస్సీ అమ్మాయి సుమారు రెండున్నర నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం అమ్మాయి అబ్బాయి వాళ్ళ ఇంట్లో కాపురం చేసే సందర్భంలో మార్చి 8వ తేదీన మృతి చెందింది. మృతి చెందిన వెంటనే మనోహర్ రాత్రి పురుగుల మందు సేవించి, చికిత్స చేయడంతో బతికి బయటపడ్డాడు. కాగా అమ్మాయి మృతికి అబ్బాయి తల్లిదండ్రుల వేధింపులే కారణమని కేసు నమోదు కావడంతో అబ్బాయి తో పాటు ఇద్దరు తల్లిదండ్రులు నల్గొండ జైలుకు వెళ్లి మూడు నెలలు శిక్ష అనుభవించారు. కాగా ఇటీవలనే పది రోజుల క్రితం జైలు నుంచి రిలీజ్ అయ్యారు. కాగా తల్లిదండ్రులు భువనగిరి మండలం చీమల కొండూరులో నివాసం ఉంటుండగా, వారి కుమారుడు మనోహర్ బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో బంధువుల ఇంటి వద్ద ఉంటున్నాడు. కాగా సోమవారం మండల కేంద్రంలో ఎం ఎస్ ఎన్ కంపెనీ వెనకాల మంగళవారం సాయంత్రం ఉరివేసుకొని చనిపోయాడు. బుధవారం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామం చీమల కొండూరులో జరగనున్నాయి. కాగా మృతికి గల కారణాలు తెలియ రాలేదు. జైలు జీవితం అనుభవించి మనస్థాపానికి గురై చనిపోయాడా, లేదా ఎవరైనా చంపేసి ఉంటారని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న డిపో మేనేజర్.?

**- నిబంధనల పేరుతో ఇంక్రిమెంట్ కట్..**
**- తీవ్రంగా నష్టపోతున్న కార్మికులు**




**తరంగాలు-అచ్చంపేట**

ఆర్టీసీ ఆదాయం కోసం కష్టపడి నిరంతరంగా కృషి చేస్తున్న కార్మికుల పట్ల అచ్చంపేట డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వహిస్తూ చిన్నచిన్న కారణాలకు. ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అచ్చంపేట డిపో పరిధిలో 115 మంది డ్రైవర్లు 150 మంది కండక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబంలో ఏర్పడిన అకాల పరిస్థితుల కారణంగా విధులకు హాజరు కాకపోతే సీట్ టు డిఎం అనే విధానం ద్వారా కార్మికులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుంది. కుటుంబ ఇబ్బందుల కారణంగా, వ్యక్తిగత అనారోగ్య కారణం వల్ల ఒకరోజు విధులకు హాజరు కాకపోతే.. తర్వాత రోజు విధులకు పోవాలని కార్మికులు వెళ్లినప్పటికీ డిపో మేనేజర్ కలవకుండా మరో రెండు రోజులు విధులకు హాజరు కాకుండా కల్పిస్తున్నారు. దీనివల్ల ఒక్కొక్క కార్మికుడు రోజుకు మూడు వేల రూపాయలు నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితులను అచ్చంపేట డిపోలో ప్రతినెల 15 మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది కార్మికులకు ఇంక్రిమెంట్ బ్యాక్ చేస్తున్నారు అనేది ఆరోపణలు ఉన్నాయి. ఈ మేనేజరు వచ్చిన తర్వాత దాదాపు 15 మంది కార్మికులు ఇంక్రిమెంట్ బ్యాక్ అయ్యారని సమాచారం తెలిసింది. మహిళ కార్మికులను అని చూడకుండా కుటుంబ అవసరాలు, వ్యక్తిగత సమస్యలు చెప్పినప్పటికీ కనీసం కనికరం లేకుండా కనికరించడం లేదని పేరు చెప్పలేని కొందరు కార్మికులు ఆరోపిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు కానీ సమస్యలు బయటకు చెప్పుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. గతంలో ఎంతోమంది డిపో మేనేజర్లు పనిచేశారు. కానీ ఈ డిపో మేనేజర్ కావాలని కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని కార్మికులు ఆరోపిస్తున్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి

**-వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్**



**తరంగాలు-వనపర్తి**
ఆర్టీసీ లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అన్నారు. ఆర్టీసీలో పని చేస్తూ గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన 10 మంది సభ్యులను గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సన్మానించి విశ్రాంత ఉద్యోగుల సంఘంలోకి ఆహ్వానించి సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఆర్టీసీ లో ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు ఆసరా పింఛను, తెల్ల రేషన్ కార్డుకు అర్హులని వారికి వెంటనే తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని అదేవిధంగా సంస్థ నుండి వాళ్లకు రావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే ఆర్ సి. రెడ్డి, రాఘవ రెడ్డి, ఆర్ఎస్ఎన్. గౌడ్, వి.ఉపేందర్, ఎస్ఎం ఎల్, జి. జి. రెడ్డి, ఎంఎస్ గౌడ్, ఎన్. శ్రీనివాసులు, బి.రాములు, స్వామి గౌడ్ లతో పాటు సంఘంలో చేరిన కొత్త సభ్యులు బి.వి.రావు, జె.ఆర్.రెడ్డి, ఎస్. వి. రెడ్డి, భాస్కర్, మన్యం, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, ఎల్లయ్య, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులు పనులు ప్రారంభించిన హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు



**తరంగాలు-హైదర్ నగర్**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ రోడ్ నంబర్ 2, 3, 4, 5, లలో చేపట్టనున్న యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా ప్రజల సహకారంతో హైదర్ నగర్ డివిజన్ లో నూరు శాతం సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు పూర్తి చేస్తామని అన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నక్క శ్రీనివాస్, సత్యనారాయణ, రాజీ రెడ్డి, చాట్ల రవి, చంద్రయ్య, రాఘవేందర్ రెడ్డి, అంజి రెడ్డి, నరేందర్ రెడ్డి, దేవేందర్, ఎల్ల స్వామి, పీరయ్య, నాగార్జున రెడ్డి, బ్రహ్మయ్య, చంద్ర రెడ్డి, నాయుడు, రాఘవేందర్ రావు, నరసింహ రెడ్డి, శ్రీశైలం, రాం చందర్, బాలకృష్ణ, నరేష్ మరియు మహిళలు విమల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రెన్ పార్క్ ఏర్పాటు..

**- ఆహ్లాదం పంచ నున్న అంకమ్మ చెరువు కట్ట..**






**తరంగాలు-అశ్వారావుపేట**
నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి పంచాయితీ పరిధిలోని అంకమ్మ చెరువు కట్ట పై లైన్స్ క్లబ్ అశ్వారావుపేట మండల కమిటీ ఆర్థిక సౌజన్యంతో రూ.1.30 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేసిన పిల్లల పార్క్ ను బుధవారం జిల్లా గవర్నర్ లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శివ ప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు.తర్వాత వీధి వ్యాపారులకు ఎండ నుండి కాపాడే గొడుగులు ను వితరణ గా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ కట్ట పై ఆంజనేయ,బుద్ధుడు విగ్రహాలు వీక్షకులను అలరించడం మే కాకుండా ప్రతీ మంగళవారం అభయాంజనేయ భక్త మండలి ఉచిత అన్నదానం,ఆధ్యాత్మిక క్రతువులు నిర్వహిస్తు ఉండే వారని, కొత్తగా ఏర్పాటు చేసిన పిల్లల పార్క్ తో ఇకనుండి ఇక్కడ ఆహ్లాదం అలరించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అశ్వారావుపేట అధ్యక్షుడు దూబగుంట్ల దుర్గారావు,విశ్రాంత ఉద్యోగి,ఉపన్యాసకుడు యు.ఎస్ ప్రకాష్ రావు,అడ్వకేట్ లక్కినేని నరేంద్ర బాబు,కోటగిరి మోహన్ రావు,జూపల్లి బ్రహ్మ రావు, సుబ్రహ్మణ్యం,విద్యావేత్త లు కొఠారి చలపతిరావు,ఐ.ప్రవీణ్ లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ సుజాతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్
- వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి



**తరంగాలు-తాడ్వాయి**
మండలంలోని కాటాపూర్ లో మూడవ అంగన్వాడీ సెంటర్, అంగన్వాడి టీచర్ రెండు సుజాతను దారుణంగా హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నరసయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ సుజాత సుమారు కాటాపురంలో గత 30 సంవత్సరాలుగా అంగన్వాడి సేవలు అందిస్తూ, గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో, చిన్నపిల్లల విషయంలో తల్లుల విషయంలో ఎన్నో సేవలు అందించారని అన్నారు. మానవీయ కోణం లో కాకుండా అతి దారుణంగా కిరాతకంగా హత్య చేయడం దారుణం అన్నారు. వారికి కుమారుడు ఉన్నారని వారి కుటుంబం అరణ్య గోచరంగా మారిందని, కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. అంతే కాకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సుజాత కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉందని, వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం అందించాలన్నారు. రెండు రోజుల్లో హంతకులపై చర్యలు తీసుకోకపోతే పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# చెట్టును ఢీకొన్న కారు.. దంపతులు మృతి



**తరంగాలు- ఖమ్మం:**
ఖమ్మం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి చెందారు. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. అందులో ఉన్న వృద్ధ దంపతులు సూర్యనారాయణ, రుక్మిణి అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బోనకల్ మండలం ముష్టికుంట్ల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గాయాలతో అపస్మారక స్థితిలో యువకులిద్దరినీ ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వృద్ధ దంపతులు మామిళ్లగూడేనికి చెందినవారిగా గుర్తించారు.

# భరత్ ప్రసాద్ గెలుపు పక్కా..

**-బిజెపిని ఆదరించినందుకు కృతజ్ఞతలు**
**-పార్టీలకు అతీతంగా ఓట్లు సాధించాం**
**-సమిష్టి కృషితోనే సాధ్యమైంది**
**-వనపర్తి లో అన్ని వర్గాల ప్రజల నుండి స్వచ్ఛందంగా ఓట్లు**
**- బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



**తరంగాలు- వనపర్తి**
నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ఏకతాటిపైకి వచ్చి బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు భారీగా ఓట్లు వేయడం ఎంతో శుభ పరిణామమని, ఎన్నికల్లో భరత్ ప్రసాద్ కచ్చితంగా గెలిచి తీరుతారని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము స్పష్టం చేశారు.పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని, దేశాన్ని సమర్థవంతంగా పాలించే సత్తా మోడీకి ఉందని ప్రజలు విశ్వసించడం వల్లనే ఇది సాధ్యమైందని అన్నారు. కర్షకులు, కార్మికులు, రైతులు, మహిళలు విద్యార్థులు యువత అన్ని వర్గాలు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని అన్నారు. ముఖ్యంగా ఆ శ్రీరాముడి చల్లని ఆశీస్సులతోనే భరత్ ప్రసాద్ గెలుపు ఖాయం అయిందని, దాదాపు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 ఎంపి సీట్ల పిలుపుతో భారత ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపుకు తెలంగాణలో భారీ స్పందన లభించిందని అన్నారు. ఇది సమిష్టి కృషి అని కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని బచ్చు రాము అన్నారు.

# అచ్చంపేటలో అరాచక పాలన నడుస్తుంది: గువ్వల బాలరాజు

**-పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారు.**



**తరంగాలు-అచ్చంపేట**
అచ్చంపేటలో అరాచక పాలన నడుస్తుందని, బిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు కుటుంబంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం బాధిత కుటుంబాన్ని బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకుల పైన అధికారం ఉందని అహంకారంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ కు 15 ఏళ్లుగా అధికారం లేకపోయింది. ఇప్పుడు అధికారం రాగానే అక్రమ ఇసుక రవాణా, అక్రమ మైనింగ్ పేరుతో ప్రతి నెల 50 లక్షల రూపాయలు తన ఇంట్లోకి పోతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజావ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్నాడని ఆగ్రహం వవ్యక్తం చేశాడు. మారణ ఆయుధాలతో ఇంట్లోకి వచ్చి దాడులకు పాల్పడితే పోలీసులు ఇప్పటివరకు ఒక్కరిని కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి సుమోటాగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు. విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, సుంకరి బాలరాజు, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# నాని సరిపోదా శనివారం మూవీ




వారంలో ఒక్క రోజు మాత్రమే తనలోని కోపాన్ని చూపించే సూర్య అనే యువకుడిగా తెరపై సందడి చేయనున్నాడు... నాని. కోపానికి ఆ ఒక్క రోజే ఎందుకో తెలియాలంటే మాత్రం 'సరిపోదా శనివారం' చూడాల్సిందే. నాని కథానాయకుడిగా... వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానాయిక. డి.వి.వి.దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పతాక సన్నివేశాల్ని హైదరాబాద్‌లో తెరకెక్కిస్తున్నారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన భారీ సెట్‌లో... నాని, ఇతర తారాగణంపై పోరాట ఘట్టాల్ని చిత్రీకరిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. 'నాని మునుపెన్నడూ చేయని సూర్య అనే ఓ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 29న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ'ని ఓ ప్రకటనలో స్పష్టం చేశాయి. ఎస్.జె.సూర్య, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: మురళి.జి, కూర్పు: కార్తీక శ్రీనివాస్, పోరాటాలు: రామ్ లక్ష్మణ్.

# బాబోయ్..దృశ్యం పాప అరాచకం..



సినీ పరిశ్రమలో మొన్నటి వరకు చైల్డ్ ఆర్టిస్టులుగా కనిపించిన చిన్నారు.. ఇప్పుడు హీరోహీరోయిన్లుగా అలరిస్తున్నారు. కొందరు బ్యాక్ టూ బ్యాక్ సినిమా ఆఫర్స్ అందుకుంటూ తమకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక మరికొందరు సోషల్ మీడియాలో ఊహించిన విధంగా కనిపిస్తున్నారు. నిత్యం ఏదోక పోస్ట్, ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. అలగే పలువురు చైల్డ్ ఆర్టిస్ట్.. గ్లామరస్ హీరోయిన్లకు ఏమాత్రం తగ్గకుండా గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్లకు షాకిస్తున్నారు. ఇప్పుడు ఓ చైల్డ్ ఆర్టిస్ట్ పోస్ట్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. దృశ్యం సినిమాలో వెంకటేశ్ చిన్న కూతురిగా నటించిన ఎస్తర్ అనిల్ గుర్తుందిగా.. ఇప్పుడు ఈబ్యూటీ నెట్టింట చేసే సందడి గురించి చెప్పక్కర్లేదు మలయాళంలో పలు చిత్రాల్లో నటించిన ఎస్తర్ అనిల్ ఇప్పుడు హీరోయిన్ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో కథానాయికగా కనిపించినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈబ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో కథానాయికగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది. కంటెంట్, పాత్ర సంబంధం లేకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని చూస్తుంది. ఇదంతా పక్కన పెడితే ఈ బ్యూటీ నెట్టింట చేసే గురించి చెప్పక్కర్లేదు. సోషల్ మీడియాలో ఎప్పుడు గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. తాజాగా వెకేషన్ వెళ్లిన ఈ అమ్మడు అక్కడ బికినలో దర్శనమిచ్చింది. అందమైన స్విమ్మింగ్ పూల్లో లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న ఫోటోస్ షేర్ చేసింది. దీంతో ఎస్తర్ అనిల్ ఫోటోస్ చూసి నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు. మొన్నటివరకు చైల్డ్ ఆర్టిస్ గా కనిపించిన అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ హీరోయిన్ కు ఏమాత్రం తక్కువ కాకుండా ఉందేంటీ అంటూ షాకవుతున్నారు. ప్రస్తుతం మలయాళంలో ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీలో నటిస్తుంది ఎస్తర్ అనిల్. అలాగే ఈ బ్యూటీకి తెలుగులోనూ అవకాశాలు వస్తున్నట్లు తెలుస్తోంది.

# ఫ్రీజింగ్ ఎగ్స్‌పై తప్పుడు వార్తలు

## అసమనం వ్యక్తం చేసిన నటి మెహరీన్



తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని నటి మెహరీన్ పిర్జాదా మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు. ఇటీవల ఆమె 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి వివరిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. దానిపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు రాశాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన మెహరీన్.. అసహనం వ్యక్తం చేశారు. 'కొన్ని మీడియా సంస్థల్లో పనిచేసే వారు వారి వృత్తిని గౌరవించాల్సిన అవసరం ఉంది. అర్థం చేసుకుని వార్తలను ప్రచురించండి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం అనైతికమే కాదు.. చట్ట విరుద్ధం. ఇటీవల నేను పెట్టిన 'ఫ్రీజింగ్ ఎగ్స్' పోస్ట్‌పై కొందరు రకరకాల వార్తలు రాశారు. నేను ధైర్యం చేసి ఈ విషయం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. బాధ్యతయుతమైన సెలబ్రిటీగా కొందరికి దీని గురించి అవగాహన కల్పించడం కోసం పోస్ట్ పెట్టాను. పిల్లలు అప్పుడే వద్దని భావించే తల్లి దండ్రులకు ఎగ్ ఫ్రీజింగ్ పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి తెలియకుండా మీ స్వార్థం కోసం తప్పుడు కథనాలు రాశారు. నేను ప్రెగ్నెంట్ అని ప్రచారం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. నాపై పెట్టిన పోస్ట్‌లను తొలగించండి. బహిరంగ క్షమాపణలు చెప్పండి' అని మెహరీన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. నెటిజన్లు ఆమెకు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.రి

# మమ్ముట్టి సినిమాలో నయనతార



అద్భుతమైన నటన.. ఆకర్షించే అందంతో సినీప్రియుల్ని మెప్పిస్తుంది అందాల తార నయనతార. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈమె.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తుంది. మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ చిత్రంలో నయనతార కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. 'ప్రముఖ దర్శకుడు గౌతమ్ మేనన్.. మమ్ముట్టితో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ఆయనతో జోడీ కట్టడానికి నయన్‌తో చర్చలు జరుపుతోంది చిత్రబృందం. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. మమ్ముట్టి, నయన్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుతియా నియమమ్' మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఎలా మెప్పించనుందో చూడాలి. ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్' చిత్రీకరణలో ఉంది నయన్.

# డబుల్ ఇస్మార్ట్ టీజర్ విడుదల




రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో 2019లో 'ఇస్మార్ట్ శంకర్' సినిమా పెద్ద విజయం సాధించింది. అటు రామ్ కీ, ఇటు పూరి జగన్ కి ఆ సినిమా ఒక పెద్ద బ్రేక్ ఇవ్వటమే కాకుండా, ఎన్నాళ్ళ నుండో విజయం కోసం ఎదురు చూస్తున్న పూరి జగన్ ఆ సినిమాతో మళ్ళీ ఫార్మ్ లోకి వచ్చారు. ఆ సినిమాలో రామ్ తెలంగాణ యాస మాట్లాడి ఒక మాస్ పాత్రలో ప్రేక్షకులని ఎంతగానే ఆకట్టుకున్నారు. పూరి జగన్ ఆ సినిమాలో రామ్ కి ఎంత హైప్ ఇవ్వాలో అంత ఇచ్చి, రామ్ కెరీర్ లో 'ఇస్మార్ట్ శంకర్' ఒక మరపురాని చిత్రంగా మలిచారు. మళ్ళీ ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ గా 'డబుల్ ఇస్మార్ట్' అని సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పుడు చిత్రీకరణ దశలో వుంది, రామ్ పోతినేని పుట్టినరోజు సందర్భంగా ఆ సినిమా నుండి ఒక టీజర్ ను విడుదల చేశారు. రామ్ కి ఈ 'డబుల్ ఇస్మార్ట్' మళ్ళీ ఒక మంచి బ్రేక్ ఇస్తుందని అనుకుంటున్నారు. ఎందుకంటే 'ఇస్మార్ట్ శంకర్' తరువాత రామ్ సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. ఇప్పుడు ఈ 'డబుల్ ఇస్మార్ట్' పైనే ఆశలు పెట్టుకున్నారు. ఇంకో పక్క దర్శకుడు పూరి జగన్నాథ్ కూడా ఈ సినిమాతో మళ్ళీ విజయం సాధించాలని చూస్తున్నారు. అందుకనే ఈ సినిమాపై దృష్టి పెట్టి ఎలా అయినా మళ్ళీ ఫార్మ్ లోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఈ సినిమానుండి విడుదలైన టీజర్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అవుతోంది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ టీజర్ విడుదలైంది. బాలీవుడ్ కి చెందిన సంజయ్ దత్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**